ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం16
డిసెంబర్ 2022

నీరవ్ మోదీకి

## బ్రిటన్ కోర్టు షాక్..

ఇప్పుడిక ఇండియాకే!

మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ భారత్ నుంచి పరారైన వజ్రాల వ్యాపారి



వివరాలు 2 లో..

ప్రధాని మోడీతో

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ



సీఎం జగన్‌పై

## పవన్‌కల్యాణ్ సెటైర్లు



వివరాలు 2 లో..

# లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి!



వివరాలు 2 లో..

**జమిలి ఎన్నికలే మేలని కేంద్ర ప్రభుత్వం మరోసారి అభిప్రాయపడింది.**

**న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికలే మేలని కేంద్ర ప్రభుత్వం మరోసారి అభిప్రాయపడింది. రాజ్యసభలో సభ్యుల ప్రశ్నకు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు జవాబిచ్చారు. లోకసభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 1951, 1952, 1957, 1962, 1967లో జమిలి ఎన్నికలు జరిగాయని తెలిపారు. 1968, 69లో పలు అసెంబ్లీలు నిర్ణీత గడువు కంటే ముందే రద్దుకావడంతో జమిలి ఎన్నికలకు అంతరాయం కలిగిందని రిజుజు చెప్పారు. విడివిడిగా ఎన్నికల నిర్వహణతో బడ్జెట్ పెరిగిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పరిపాలనలో సుస్థిరత కోసం జమిలి ఎన్నికలే మేలంటూ లా కమిషన్ తన 170వ నివేదికలోనూ సూచించిందని కేంద్రం తెలిపింది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చినప్పటినుంచీ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావిస్తూనే ఉన్నారు. అనేక మంది మేధావులు, ప్రజాస్వామ్యవాదులు ఈ నిర్ణయాన్ని సమర్థిస్తున్నారు. అయితే జమిలి ఎన్నికల నిర్వహణపై కొన్ని పార్టీల నేతల్లో ఇప్పటికే అపోహలు, ఆందోళనలున్నాయి. వారి ఆందోళనలను తొలగించేందుకు కేంద్రం మరింత కసరత్తు చేయాల్సి ఉంటుంది. దేశవ్యాప్తంగా మరింత చైతన్యం తీసు కురావాల్సిఉంటుందనిరాజకీయ పండితులు సూచిస్తున్నారు



ఏపీలో 28 రూట్లలో

## విమాన సర్వీసులు..

కేంద్ర ప్రభుత్వం వెల్లడి

**న్యూఢిల్లీ,** : ఉడాన్ స్కీమ్ కింద విమానాలు నడిపేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని కడప, కర్నూలు, ప్రకాశం బ్యారేజీ వాటర్ ఏరోడ్రోమ్‌లను గుర్తించామని కేంద్రం తెలిపింది. కడప, కర్నూలు నుంచి ఇప్పటికే ఉడాన్ విమానాల రాకపోకలు సాగుతున్నాయని వైఎస్సార్సీపీ ఎంపీలు చింతా అనురాధ, బెల్లాన చంద్రశేఖర్ అడిగిన ప్రశ్నలకు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా రాతపూర్వక సమాధానమిచ్చారు.%ప్రకాశం బ్యారేజీ ఏరోడ్రోమ్ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని అంశమని అన్నారు. అక్కడ ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కూడా పూర్తయిందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఉడాన్ పథకం కింద మొత్తం 28 రూట్లలో విమాన సర్వీసులు నడుస్తున్నాయని చెప్పారు. ఉడాన్ అనేది ఇప్పటికే కొనసాగుతున్న పథకమని, సమయానుకూలంగా బిడ్డింగ్ రౌండ్లు నిర్వహించి, కొత్త విమానాశ్రయాలు, కొత్త రూట్లను చేర్చడం జరుగుతుందని కేంద్రమంత్రి తెలిపారు.

వివరాలు 2 లో..

జేడీయూ,

## ఆర్జేడీ విలీనం?..

బీజేపీకి చెక్ పెట్టే వ్యూహాలకు పదును



భారత్ అమ్ముల

పొదిలో మరో అస్త్రం..

'అగ్ని 5' మిస్సైల్ లాంచ్ సక్సెస్?!



24 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీహార్ రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకునే సంకేతాలు కనిపిస్తున్నాయి. బీజేపీకి చెక్ పెట్టే లక్ష్యంతో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ వ్యూహాలకు పదును పెడుతున్నట్లు తెలుస్తోంది. అటు కేంద్రంలోనూ, వివరాలు 2 లో..

# పొరుగు రాష్ట్రాలపై కేసీఆర్ నజర్..

ఢిల్లీలో ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలతో భేటీ



**న్యూఢిల్లీ,** : భారత రాష్ట్ర సమితి జాతీయ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆ పార్టీ అధినేత కే. చంద్రశేఖర రావు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. గురువారం ఇరుగు పొరుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులతో సమావేశమైనట్టు తెలిసింది. పార్టీని జాతీయస్థాయిలో విస్తరించే క్రమంలో ఆయా రాష్ట్రాల్లో పరిస్థితుల గురించి తెలుసుకుని, ఎక్కడికి తగిన ప్రణాళిక అక్కడ రచించాలని కేసీఆర్ భావిస్తున్నట్టు తెలిసింది. తెలంగాణకు ఆనుకున్న కర్నాటక ఉత్తర భాగంలో ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆహారపుటలవాట్లు, భౌగోళిక-వాతావరణ పరిస్థితులు ఒకేలా ఉన్నందున పార్టీ విస్తరణ పనులను ఆ ప్రాంతంతో మొదలుపెట్టాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.పైగా తెలంగాణ సరిహద్దుల్లోని కర్నాటక గ్రామాల ప్రజలు రెండు రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలు, అందిస్తున్న సంక్షేమ ఫలాల విషయంలో తేడాలను స్పష్టంగా గమనిస్తున్నారు. కొన్ని చోట్ల తమ గ్రామాలను తెలంగాణలో కలపాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తెలంగాణలో అమలవుతున్న తరహాలో రైతు బంధు, ఉచిత విద్యుత్తు సహా ఇతర సంక్షేమ ఫలాలను అందించాలని ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఈ పోలిక ఆ రాష్ట్రంలో అడుగుపెట్టడానికి దోహదపడుతుందని కేసీఆర్ భావిస్తున్నటు వివరాలు 2 లో..

# నీరవ్ మోదీకి బ్రిటన్ కోర్టు షాక్..

## ఇప్పుడిక ఇండియాకే!



**లండన్:** మనీ లాండరింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ భారత్ నుంచి పరారైన వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ కి బ్రిటన్ కోర్టులో చుక్కెదురైంది. తనను భారత్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు లండన్ హైకోర్టు నిరాకరించింది. గుజరాత్‌కు చెందిన 51 ఏళ్ల నీరవ్ మోదీ రూ. 11 వేల కోట్ల పంజాబ్ నేషనల్ బ్యాంక్ ( కుంభకోణం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆ వివరాలు బయటపడడానికి ముందే 2018లో ఆయన భారత్ నుంచి పరారయ్యారు.తనను కనుక భారత్‌కు అప్పగిస్తే ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు వస్తాయని ఆయన వాదించారు. అయితే, ఆయన వాదనను కోర్టు కొట్టివేసింది. నీరవ్ మానసిక పరిస్థితి, ఆయన ఆత్మహత్యకు పాల్పడే ప్రమాదం ఉందన్న కారణంతో ఆయనను భారత్‌కు అప్పగించడం అన్యాయంగా, లేదంటే అణచివేతకు గురిచేస్తుందన్న విషయంతో తాము ఏకీభవించలేమని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. చట్టపరమైన ఖర్చుల కింద దాదాపు రూ. 1.5 కోట్లు చెల్లించాలని నీరవ్‌ను ఆదేశించింది.లండన్ హైకోర్టు తీర్పుతో నీరవ్ మోదీకి ఉన్న అన్ని దారులు మూసుకు పోయినట్టే. ఇప్పుడిక ఆయన భారత్‌కు వచ్చి విచారణ ఎదుర్కోక తప్పని పరిస్థితి ఎదురైంది. గత నెలలోనూ ఆయన అభ్యర్థనను హైకోర్టు కొట్టివేసింది. ఇప్పుడు ఆయనకు ఉన్న ఏకైక మార్గం యూరోపియన్ కోర్ట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్‌ను ఆశ్రయించడమే. 2019 మార్చిలో అరెస్ట్ అయిన నీరవ్ మోదీ ప్రస్తుతం లండన్ జైలులో ఉన్నారు. కాగా, అంటిగ్వా అండ్ బార్బుడా పౌరసత్వం తీసుకున్న నీరవ్ మోదీ మేనమామ మెహుల్ చోక్సీ (%వీవష్త్రబశ్రీ జష్ట్రశీఎంఱ%) కూడా ఇదే కేసులో నిందితుడిగా ఉన్నారు.

# ప్రధాని మోడీతో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి భేటీ



ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ప్రధాని మోడీతో మీటింగ్ కు అపాయింట్?మెంట్ ఖరారైంది. రేపు ఉదయం 11 గంటలకు ప్రధాని కార్యాలయానికి రావాలని పీఎంవో నుంచి సమాచారం అందినట్లు తెలుస్తోంది. అభివృద్ధి పనులపై చర్చించేందుకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మోడీ అపాయింట్?మెంట్ కోరారు. భేటీ సందర్భంగా వెంకట్ రెడ్డి కీలక అంశాలను ప్రధాని దృష్టికి తీసుకురానున్నట్లు తెలుస్తోంది.కాలుష్యం కారణంగా నల్గొండలో మూసీ పరివాహక ప్రాంతాలకు ఇబ్బంది కలుగుతోందని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రధాని దృష్టికి తీసుకురానున్నట్లు సమాచారం. నమామి మూసీ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన ప్రధానిని కోరనున్నట్లు తెలుస్తోంది మెట్రో, ఎంఎంటీఎస్?కు సంబంధించి పలు అంశాలపై ప్రధాని వద్ద ప్రస్తావించే అవకాశముంది. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపై కూడా వీరి మధ్య చర్చ జరిగే అవకాశం ఉంది. అలాగే... హైదరాబాద్, విజయవాడ హైవే గురించి ప్రధాని దృష్టికి పలు అంశాలను కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీసుకెళ్లనున్నారు.

# సీఎం జగన్‌పై పవన్‌కల్యాణ్ సెటైర్లు



**అమరావతి:** అధినేత పవన్?కల్యాణ్ సెటైర్లు వేశారు. మంత్రుల భేటీలో జగన్ వ్యాఖ్యలపై ఆయన వ్యంగ్యాస్త్రంగా మాట్లాడారు. ఎన్నికలు దగ్గర పడ్డాయి, మంత్రులు అవినీతికి దూరంగా ఉండండి.. అంటూ జగన్ చెబుతున్న కార్టూన్?ను పవన్ పోస్ట్ చేశారు. అవినీతికి కరప్షన్ హాలిడే ప్రకటించడం ప్రశంసనీయం అంటూ ట్వీట్టర్ వేదికగా స్పందించారు.కాగా 'మంత్రులంతా అవినీతికి దూరంగా ఉండండి. ఎలాంటి ఆరోపణలు రాకుండా జాగ్రత్తగా వ్యవహరించండి' అని సీఎం జగన్ మంత్రులకు స్పష్టం చేసినట్లుగా... 'వచ్చే 13, 16 నెలల్లో ఎన్నికలు రాబోతున్న సమయంలో మీపై మీడియా ఫోకస్ ఎక్కువగా ఉంటుంది. మంత్రులుగా మీపై ఆరోపణలు వస్తే అవి ప్రభుత్వంపై ప్రభావం చూపుతాయి' అని ఆయన హెచ్చరించినట్లు తెలిసింది. మంగళవారం సచివాలయంలో నిర్వహించిన మంత్రివర్గ సమావేశం సందర్భంగా అవినీతిపై మంత్రులతో సీఎం కీలక వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది

# 16 నెలల కార్యాచరణపై జగన్ దిశానిర్దేశం

ఎన్టీఆర్: మైలవరం నియోజకవర్గ నేతలతో సీఎం జగన్ (%జీఘస్త్రుఱఅ%) సమీక్షించారు. మైలవరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి, అభివృద్ధి సంక్షేమ పథకాలు, సమస్యలపై సీఎం చర్చించారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ (%మీూ ఝఖయిత్రు ఖతీఱంష్ట్రఋఱజూతీఘయిఃఎ%) తెలిపారు. గడచిన మూడున్నరేళ్లలో నియోజకవర్గంలో ఏం జరుగుతుందో చెప్పారని,.. 16 నెలల కార్యాచరణపై సీఎం జగన్ దిశానిర్దేశం చేశారని ఎమ్మెల్యే చెప్పారు. మైలవరం నియోజకవర్గంలో ఉన్న ప్రధాన సమస్యలను సీఎం అడిగి తెలుసుకున్నారని కృష్ణప్రసాద్ వెల్లడించారు. పార్టీలో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని ఆదేశించారని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.

# పొరుగు రాష్ట్రాలపై కేసీఆర్ నజర్..

**ఢిల్లీలో ఇతర రాష్ట్రాల ఎమ్మెల్యేలతో భేటీ**



**న్యూఢిల్లీ,** : భారత రాష్ట్ర సమితి జాతీయ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆ పార్టీ అధినేత కే. చంద్రశేఖర రావు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. గురువారం ఇరుగు పొరుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులతో సమావేశమైనట్టు తెలిసింది. పార్టీని జాతీయస్థాయిలో విస్తరించే క్రమంలో ఆయా రాష్ట్రాల్లో పరిస్థితుల గురించి తెలుసుకుని, ఎక్కడికి తగిన ప్రణాళిక అక్కడ రచించాలని కేసీఆర్ భావిస్తున్నట్టు తెలిసింది. తెలంగాణకు ఆనుకున్న కర్నాటక ఉత్తర భాగంలో ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆహారపుటలవాట్లు, భౌగోళిక-వాతావరణ పరిస్థితులు ఒకేలా ఉన్నందున పార్టీ విస్తరణ పనులను ఆ ప్రాంతంతో మొదలుపెట్టాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది.పైగా తెలంగాణ సరిహద్దుల్లోని కర్నాటక గ్రామాల ప్రజలు రెండు రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలు, అందిస్తున్న సంక్షేమ ఫలాల విషయంలో తేడాలను స్పష్టంగా గమనిస్తున్నారు. కొన్ని చోట్ల తమ గ్రామాలను తెలంగాణలో కలపాల్సిందిగా డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తెలంగాణలో అమలవుతున్న తరహాలో రైతు బంధు, ఉచిత విద్యుత్తు సహా ఇతర సంక్షేమ ఫలాలను అందించాలని ప్రజలు స్థానిక ప్రజాప్రతినిధులను కోరుతున్నారు. ఈ పోలిక ఆ రాష్ట్రంలో అడుగుపెట్టడానికి దోహదపడుతుందని కేసీఆర్ భావిస్తున్నట్టు తెలిసింది.

కర్నాటకలోని దక్షిణ ప్రాంతంలో పట్టున్న జేడీ(ఎస్)తో కలిసి ఆ రాష్ట్రంలో పోటీచేయాలని ప్రణాళికలు రచిస్తున్న కేసీఆర్, జేడీ(ఎస్)కు పెద్దగా పట్టులేని ఉత్తర కర్నాటకలో పార్టీని విస్తరించడం కోసం అక్కడ వేర్వేరు పార్టీల్లోని బలమైన నేతలను బీఆర్ఎస్‌లో చేర్చుకోవాలని చూస్తున్నారు. ఈ క్రమంలోనే కర్నాటకకు చెందిన కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు సహా మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా కేసీఆర్‌తో జరిగిన భేటీకి హాజరైనట్టు బీఆర్ఎస్ పార్టీ వర్గాల ద్వారా తెలిసింది.

**పెళ్లి కార్డుతో ఓవైసీ**

గురువారం మధ్యాహ్నం తర్వాత సీఎం కేసీఆర్‌ను ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ వచ్చి కలిశారు. ఢిల్లీలోని కేసీఆర్ అధికారిక నివాసం 23, తుగ్లక్ రోడ్ నివాసంలో ఈ భేటీ జరిగింది. బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవం, జాతీయస్థాయి విస్తరణ కోసం చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. కేసీఆర్ ప్రయత్నాలకు ఓవైసీ శుభాకాంక్షలు తెలిపినట్టు సమాచారం. అయితే భేటీ అనంతరం ఓవైసీ మీడియాతో మాట్లాడుతూ తన కుమార్తె వివాహానికి ఆహ్వానించడం కోసమే కేసీఆర్ ను కలిసినట్టు తెలిపారు. ఈ మేరకు పెళ్లికార్డును కేసీఆర్‌కు అందజేస్తున్న ఫొటోను విడుదల చేశారు.

నేతలు, కార్యకర్తలతో కోలాహలం

తెలంగాణ సీఎం నివాసం గులాబీ రంగు దుస్తులతో కోలాహలంగా మారింది. పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం కోసం తెలంగాణ నలుమూలల నుంచి వచ్చి పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజా సంఘాల నేతలు, రైతు సంఘాల నేతలు గురువారం కేసీఆర్‌ను కలిశారు. ఉదయం నుంచి రాత్రి వరకు కేసీఆర్ ను కలిసే సందర్శకులతో ఆయన నివాసంలో సందడి నెలకొంది. పార్టీ కార్యాలయం ప్రారంభించిన వెంటనే పార్టీ అనుబంధ విభాగంగా కిసాన్ సెల్ ఏర్పాటు చేసిన కేసీఆర్, గురువారం మరికొందరు రైతు సంఘాల నేతలతో చర్చలు జరిపారు.దీని కంటే ముందే బీఆర్ఎస్ రైతు నేతలు వివిధ రైతు సంఘాల నేతలతో సమావేశమై తెలంగాణలో అమలవుతున్న రైతు అనుకూల పథకాల గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో సాధించిన పురోగతి, పెరిగిన సాగు విస్తీర్ణం, రికార్డు స్థాయిలో పెరిగిన పంట దిగుబడుల గురించి సవివరంగా గణాంకాలతో సహా తెలియజేశారు. గతంలో అనేక వేదికలపై కేసీఆర్‌తో పాటు కూర్చున్న భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) నేత రాకేశ్ టికాయత్ కూడా ఈ అంశాల గురించి ఉత్తరాదిన విస్తృతంగా ప్రచారం చేశారు. దీనికి తోడు రైతు ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల కుటుంబాలకు కేసీఆర్ ఆర్థిక సహాయాన్ని అందజేయడం కూడా మరింత కలిసొచ్చింది. ఈ క్రమంలో గురువారం పలు రైతు సంఘాల నేతలు కేసీఆర్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపినట్టు తెలిసింది.ఇదిలా ఉంటే పార్టీకి చెందిన నేతలు పలువురు కేసీఆర్‌ను కలిసి ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. హైదరాబాద్‌లో ఉంటే తమ పార్టీ అధినేతను కలవడం అంత సులభం కాదని, ఢిల్లీలో కలవడానికి వీలుపడుతుందన్న ఉద్దేశంలో పలువురు నేతలు గురువారం తమ తిరుగు ప్రయాణాలను రద్దు చేసుకుని మరీ కేసీఆర్‌ను కలిసేందుకు పోటీపడ్డారు. కలవలేకపోయినవారు శుక్ర, శనివారాల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుందామని ఎదురుచూస్తున్నారు. మరో రెండ్రోజులు ఢిల్లీలోనే ఉండనున్న కేసీఆర్, పార్టీని విస్తరించే కసరత్తులోనే నిమగ్నమవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# జేడీయూ, ఆర్జేడీ విలీనం?..

## బీజేపీకి చెక్ పెట్టే వ్యూహాలకు పదును

2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీహార్ రాజకీయాల్లో పెనుమార్పులు చోటుచేసుకునే సంకేతాలు కనిపిస్తున్నాయి. బీజేపీకి చెక్ పెట్టే లక్ష్యంతో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ వ్యూహాలకు పదును పెడుతున్నట్లు తెలుస్తోంది. అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ భారతీయ జనతాపార్టీని గద్దె దించడమే లక్ష్యమని ఇప్పటికే అనేక వేదికలపై నితీశ్ స్పష్టంచేశారు. పైగా 2025 ఎన్నికల్లో కూటమికి ఆర్జేడీ చీఫ్, డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ సారథ్యం వహిస్తారని చెప్పడం ద్వారా కొత్త చర్చకు తెరలేపారు. జేడీయూ, ఆర్జేడీ విలీనం గురించి తరచూ జరుగుతున్న చర్చకు ఈ వ్యాఖ్యలు మరింత బలాన్నిచ్చాయి. దీంతో ఈరెండు పార్టీల విలీనం అంశం మరోసారి తెరపైకి వచ్చింది. బీజేపీతో బంధాన్ని తెంచేసుకుని ఆర్జేడీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత, బీజేపీకి వ్యతిరేకంగా నితీశ్ దూకుడు పెంచారు.

%జాతీయ స్థాయిలోనూ మోడీని గద్దె దించేందుకు విపక్షాలను ఏకంచేసే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ విలీనం దిశగా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో న్యూఢిల్లి%ఎ%లో ఆర్జేడీ జాతీయ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ భేటీలో పార్టీ పేరు, గుర్తు మార్చే అధికారం లాలూకు, ఆయన కుమారుడు తేజస్వీ యాదవ్‌కు కట్టబెడుతూ తీర్మానం చేశారు. లాలూ విశ్వసనీయ సహాయకుడు భోలా యాదవ్ ప్రతిపాదించిన తీర్మానం అప్పట్లోనే విలీన ఊహాగానాలకు బీజం వేసింది. నవంబర్‌లో బీజేపీ సీనియర్ నేత సుశీల్ మోడీ కూడా జేడీయు-ఆర్జేడీ విలీనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ పరిణామ క్రమాలన్నిటినీ విశ్లేషిస్తే, తెరవెనుక భారీ వ్యూహానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని, ఇది రెండు పార్టీల విలీనానికి దారితీయొచ్చనే బలమైన సంకేతాలన ఇస్తున్నది. ఇప్పుడు జేడీయూ-ఆర్జేడీ విలీనం జరిగితే, లోక్‌సభ ఎన్నికలకు ముందు నితీశ్ కుమార్ దాని నాయకుడిగా ఎదగవచ్చు. బీహార్‌లో తేజస్వీ యాదవ్ ప్రభుత్వాన్ని నడిపించే అవకాశం ఉంది.ఆత్మహత్యా సదృశమే : కుష్వాహాసీఎం నితీశ్ కుమార్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు బీహార్ రాజకీయాలతోపాటు, ఆయన సొంతపార్టీ అయిన జేడీయూలోనూ ప్రకంపనలు రేకెత్తిస్తున్నది. ఆర్జేడీలో జేడీయూ విలీనాన్ని నితీశ్ పార్టీ నేతలు కొట్టిపారేస్తున్నారు. అలాంటిదేమీ లేదంటున్నారు. ఇదంతా మీడియా ప్రచారమేనని, బీజేపీ కుట్రలో భాగమేనని ఆరోపిస్తున్నారు. జేడీయూ నాయకుడు ఉపేంద్ర కుష్వాహా మాట్లాడుతూ, ఆర్జేడీతో విలీనానికి ఎంతమాత్రం అవకాశం లేదని తేల్చిచెప్పారు. రెండు పార్టీలను విలీనం చేయడం ఆత్మహత్య సదృశమే అవుతుందని నొక్కిచెప్పారు. ఇలాంటి ఊహాగానాలకు, తప్పుదోవ పట్టించే వార్తలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. కాగా, నితీశ్ వ్యాఖ్యలపై బీజేపీ నేత సుశీల్ మోడీ మాట్లాడుతూ, జేడీయూ నేతలు ఆర్జేడీలోకి ఫిరాయిస్తారనే భయంతోనే విలీనాన్ని ముందుకు తెచ్చారని చెప్పారు. ముఖ్యంగా ఆర్జేడీతో తిరిగి పొత్తు పెట్టుకున్న తర్వాత, జేడీయూ ఎమ్మెల్యేలు తేజస్వీ చెంతకు చేరేందుకు వేచిచూస్తున్నారని పేర్కొన్నారు.



ఒక గూటి పక్షులే..

బీహార్‌లో 2005 అసెంబ్లి ఎన్నికలు 15 ఏళ్ల లాలూ-రబ్రీ పాలనకు ముగింపు పలికాయి. ఆర్జేడీతో తెగదెంపులు చేసుకుని, లాలూకి వ్యతిరేకంగా ప్రచారం చేసిన నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి అయ్యారు. కానీ, 2013లో బీజేపీని పక్కనబెట్టిన నితీశ్ ఆర్జేడీతో చేతులు కలిపారు. 2017లో ఆర్జేడీని కాదనుకుని బీజేపీతో జతకట్టారు. మళ్లి%ఎ% 2022లో ఆర్జేడీతో చెట్టపట్టాల్ వేశారు. నిజానికి ఈ రెండు పార్టీలు కాంగ్రెస్ వ్యతిరేక శక్తుల సమష్టి శక్తి అయిన జనతాదళ్‌కి చెందినవి. జనతాదళ్‌లో చీలికల తర్వాత యూపీలో సమాజ్‌వాది పార్టీ ఆవిర్భవించింది. హర్యానా, కర్ణాటక, ఒడిశాలలో జేడీయూ చీలిక వర్గాలు కొత్త పార్టీలుగా పురుడు పోసుకున్నాయి. లాలూ ప్రసాద్ యాదవ్ 1997 నుంచి ఆర్జేడీకి ఒక రూపం ఇచ్చారు. అయితే, అక్టోబర్ 2003లో శరద్ యాదవ్‌కి చెందిన జనతాదళ్‌వర్గం, జార్జి ఫెర్నాండెజ్‌కి చెందిన సమతాపార్టీ విలీనంతో జేడీ(యు) ఏర్పాటైంది. ఇందులో నితీశ్ కూడా భాగమయ్యారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రజనీకాంత్..

## అమీన్ పీర్ దర్గాని దర్శించుకోనున్న సూపర్ స్టార్

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. స్వామివారి ప్రత్యేక పూజల అనంతరం.. రజనీకాంత్ దంపతులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం అందించగా, అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

%కాగా, రజనీకాంత్ కడప అమీన్‌పీర్ దర్గాను దర్శించుకోనున్నారు. ఆయనతోపాటు మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ కూడా దర్గాకు వెళ్లనున్నారు. ప్రత్యేక పూజల అనంతరం.. ఆలయ అర్చకులు రజనీకాంత్ కు వేదాశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందించారు. శ్రీవారి దర్శనం కోసం రజినీకాంత్ బుధవారం సాయంత్రం తిరుమలకు చేరుకున్నారు. టీఎస్ఆర్ అతిథి గృహం వద్ద ఆయనకు టీటీడీ రిసెప్షన్ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఓఎస్డీ [illegible]మకృష్ణ స్వాగతం పలికారు.



# కుషాయిగూడలో మితిమీరిన హిజ్రాల ఆగడాలు

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్15:

కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కాలనీలలో చిన్నపాటి శుభకార్యం జరిగినా హిజ్రాలు రెండు,మూడు ఆటోలలో పదిమందికి పైగా వాలిపోతూ హల్ చల్ చేస్తున్నారు.వేలకు వేలు డబ్బులు అడుగుతూ ఏమాత్రం ఆలస్యం జరిగినా వాళ్లు అడిగినంత ఇవ్వలేమని బతిమిలాడిన వినకుండా కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో నానా యాగి చేస్తూ అసభ్య ప్రవర్తనలతో ఇబ్బందులు పెడుతున్నారు.గతంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని శివ సాయి నగర్ లో ఆడ కూతురు పెళ్లి ఇంట్లో హిజ్రాలు వెకిలి చేష్టలతో నానా బీభత్సం సృష్టించారు.కాలనీవాసులందరూ ఏకమై హిజ్రాలను అడ్డుకొని ఆందోళనకు దిగడం జరిగింది.ఈ విషయాన్ని డయల్ 100 కు ఫోన్ చేయగా కుషాయిగూడ పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి హిజ్రాలకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు.ఈ సంఘటన జరిగిన కొద్ది రోజుల తర్వాత కాలనీలోని మెడికల్ షాప్ లో ఉన్న మహిళ పట్ల ఓ హిజ్రా మందుల కోసం అని వచ్చి బెదిరింపులకు పాల్పడ్డాడు.

ఇదిలా ఉండగా....10 రోజుల క్రితం దాబా గార్డెన్స్ సమీపంలోని ఓ కాలనీలో తెల్లవారు జాము జరిగిన







గృహప్రవేశంలో రెండు ఆటోలలో వచ్చిన దాదాపు పదిమంది హిజ్రాలు 51 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నానా బీభత్సం సృష్టించి బెదిరింపులకు పాల్పడ్డారు.గృహప్రవేశం చేసుకుంటున్న యజమానులు సునీత కృష్ణ దంపతులు వారి ఆగడాలకు భయపడి పదివేల రూపాయలు నగదు,మరో 10 వేల రూపాయలను ఆన్లైన్ రూపంలో ముట్ట చెప్పారు.హిజ్రాల వికృత చేష్టలతో ఆందోళనకు గురైన ఇంటి యజమాని కృష్ణ ఆయాసంతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడి గృహప్రవేశం జరిగిన రోజునే ఆసుపత్రి పాలయ్యాడు.ఆస్పత్రి లో రెండు రోజుల చికిత్స కోసం మరో 35000 చెల్లించుకున్న పరిస్థితి నెలకొంది. హిజ్రాల పట్ల పోలీసులు స్పందించి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో భారత రాష్ట్ర సమితి

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్15::



దేశ రాజధాని ఢిల్లీలో భారత రాష్ట్ర సమితి(బి ఆర్ఎస్) జాతీయ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా కాప్రా సర్కిల్,ఏఎస్ రావు నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి పార్టీ జాతీయ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి పరిమితం కాకుండా దేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించి అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని,అదే బాటలో దేశాన్ని కూడా అభివృద్ధి పథంలో నడిపిస్తారని అని అన్నారు.దేశ రాజకీయాల్లోకి కెసిఆర్ అడుగు పెట్టడం వల్ల భారతదేశ దశా దిశా మారుతుందన్నారు.

## డీసీఎంల అడ్డ మార్చినందుకు మంత్రి కి డీసీఎం ఓనర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్

మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంత్రాల చెరువు నందు విశాల్ మార్ట్ ప్రక్కన వీధి వ్యాపారస్తుల కోసం నిర్మించ తలపెట్టిన వీధి వ్యాపారుల సముదాయం నందు నిలబెట్టిన డిసియంలను మంత్రి ఆదేశాల మేరకు డిసియంల వారికి నూతనముగా కేటాయించిన ఆర్.సి.ఐ రోడ్డు మంద మల్లమ్మ వెళ్లే దారిలో చదును చేసి నిలుపుటకు అనువైన స్థలం చూపించి అందులో యేర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది.ఈ సందర్భంగా డిసియం అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ మేము ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా మా సమస్యలను గుర్తించి మాకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా మరియు మాకు వ్యాపారం పెరిగే విధంగా ప్రజలకు సౌకర్యంగా ఉండేలా అనువైన స్థలం కేటాయించిన విద్యాశాఖ మంత్రి . పి సబితా ఇంద్రారెడ్డి కి ఎప్పటికి రుణపడి ఉంటామని ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం. దుర్గ దీప లాల్ చౌహాన్ ,డిప్యూటీ మేయర్ .తీగల విక్రమ్ రెడ్డి ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి మీర్ పేట బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి,బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భుపేష్ గౌడ్ కార్పొరేటర్లు యం.నందు కుమార్ వేముల నరసింహా గజ్జెల రామ్చందర్ నవీన్ గౌడ్ కో- ఆప్షన్ సభ్యులు పల్లే జంగయ్య, నాయకులు అంజయ్య సిద్దల పెద్ద బీరప్ప జనరల్ సెక్రటరీ జే.శ్రీను నాయక్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ నాగరాజు మరియు డి.సి.యం అసోసియేషన్ అధ్యక్షుడు యస్. మోహన్ రెడ్డి మరియు కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కోరుట్లలో మాజీ ఎంపీ
## ప్రచార కమిటీ చైర్మెన్ మధు యాష్కీ గౌడ్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 15.

కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచనలతో పట్టణ కాంగ్రెస్ అధ్వర్యంలో నిజామాబాద్ మాజీ ఎంపీ, తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మెన్ మధు యాష్కీ గౌడ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మధు యాష్కీ గౌడ్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించారని,రాష్ట్ర ఏర్పాటు కోసం కాంగ్రెస్ హై కమాండ్ ను ఒప్పించడంలో కీలక భూమిక పోషించాడని,ఎంపీ గా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులను చేసారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండలం కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమండ్ల సత్య నారాయణ, పట్టణ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్,పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుపాకుల భాజన్న, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మ్యాకల నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ సహాయ కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, మైనారిటీ నాయకులు నజ్జు,దండిక రాజం తోడేటి శ్రావణ్ కుమార్ , కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ముహమ్మద్ నసీర్, తదితరులు పాల్గొన్నారు..



## మాజీ సర్పంచ్ నకినమోని జంగయ్య యాదవ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి వార్త న్యూస్ డిసెంబర్ 15



కల్వకుర్తి నియోజకవర్గం లోని జూపల్లి గ్రామంలోని నకినమోని జంగయ్య యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ శ్రీ కశిరెడ్డి నారాయణ రెడ్డి ఈ కార్యక్రమంలో వెల్దండ మరియు చారకొండ మండలాల ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రజా గోస బిజెపి భరోసా బైక్ ర్యాలీ యాత్ర నేడు 7వ రోజు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు...**

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్...

నల్గొండ పట్టణ కేంద్రంలో ఏడవ రోజు ప్రజా గోస బిజెపి భరోసా బైక్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుబ్బాక శాసన సభ్యులు రఘు నందన్ రావు పాల్గొన్నారు.

నేడు ఉదయం నల్లగొండ పట్టణంలోని పాత బస్తీ హనుమాన్ దేవాలయం లో రఘు నందన్ రావు ప్రత్యేక పుజాలు నిర్వహించి తదనంతరం బైక్ ర్యాలీ ప్రారంభించారు.. ఈ ర్యాలీ నల్గొండ పట్టణ కేంద్రంలో అన్ని వీధుల్లో ఘనంగా నిర్వహించారు.ఈ యాత్ర నీ ఉద్దేశించి రఘు నందన్ రావు మాట్లాడుతూ,నల్గొండలో తెరాస ఎమ్మెల్యేని గెలిపిస్తే నల్గొండ పట్టణాన్ని దత్తతకు తీసుకుంటాను అని ముఖ్యమంత్రి మాయమాటలు చెప్పి నియోజక వర్గ ప్రజలను మోసం చేశాడు అని ఆరోపించారు.

గత నాలుగు సంవత్సరాలుగా ఎక్కడ నయా పైసా అభివృధి జరగలేదు అని, ఎలక్షన్లు సమిపిస్తున్నయి అని మళ్ళీ ఒకసారి తన మాయమాటలతో నియోజక వర్గ ప్రజలను మోసం చేయడానికి వస్తాడు అని, అవకాశం కోసం రోడ్లు వెడల్పు పేరుతో అనేక మంది వ్యాపారస్తులను రోడ్డు న పడేసి ,అదే అభివృధి అని గొప్పలు చెప్పుకుంటున్నారు అని అన్నారు.గత ఎన్నికలలో తెరాస పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీలను అమలు చేయలేదు అని,

హుజూరాబాద్ ఎన్నికల లో దళితులకు దళిత బందు ఇచ్చిందు మరి నల్గొండ నియోజక వర్గంలో ఏ ఒక్కరికీ కూడా దళిత బందు ఇవ్వలేదు అని రఘునందన్ రావు అన్నారు.పట్టణాలలో, గ్రామాలలో లో నరేంద్ర మోడి ఇస్తున్న నిధులతోనే అభివృధి జరుగుతుంది అని చెప్పారు.

బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగొని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ



రాష్ట్ర పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు ప్రజా గోస బిజెపి భరోసా బైక్ ర్యాలీ నల్గొండ నియోజక వర్గంలో నిర్వహించాము అని అన్నారు.

యాత్ర లో ఎక్కడ కూడా ఏ ఇబ్బందులూ లేకుండా ప్రజల నుండి ఘన స్వాగతం లభించిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఈ యాత్రలో ప్రజలు అనేకమైన సమస్యలను మా యాత్రలో మా దృష్టికి తీసుకొచ్చారు అని అన్నారు.

తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని బిజెపి పార్టీ తరపున హామీ ఇస్తున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

బిజెపి పార్టీ లోని ప్రతి కార్యకర్త నరేంద్ర మోడి ని స్ఫూర్తి గా తీసుకోని,ఒక ఆదిత్య నాద్ యోగి నీ స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్ రెడ్డి,యాత్ర ప్రముఖ్ వీరెల్లి చంద్ర శేకర్,బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ ,గార్లపాటి జితేందర్ కుమార్ ,పోతేపాక సాంబయ్య ,దాయం భూపాల్ రెడ్డి,చింత ముత్యాల రావు ,బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్, అయిత రాజు సిద్దు ,పచ్చవ వంశీ కృష్ణ,పట్టణ అధ్యక్షులు మోరిశెట్టి నాగేశ్వర్ రావు,బొబ్బల్లి శ్రీనివాస్ రెడ్డి,పులకరం బిక్షం,గుండా వినయ్ , రావెళ్ల కాశమ్మ ,వంగూరి రాఖీ ఆవుల మధు,చర్లపల్లి గణేష్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## మధు యాష్కీ గౌడ్ జన్మదినం సందర్భంగా పేద రోగులకు దుప్పట్లపంపిణి.




వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 15.

టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధు యాష్కీ గౌడ్ జన్మదినం సందర్భంగా బీసీ సెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పేద రోగులకు దుప్పట్ల పంపిణీకార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ లోని రైతుల ఆత్మహత్య లకు చలించిపోయి రాజకీయాల్లోకి మధు యాష్కీ వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మధు యాష్కీ గౌడ్ కీలక పాత్ర వహించారని అన్నారు. పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ఆమోదింపజేసే ప్రక్రియలో ఆనాటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వము లోని పెద్దలను ఒప్పించి, మెప్పించి బిల్లు పాస్ అయ్యేలా చూసారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర%శీ% కొరకై పార్లమెంట్ లోపల, తెలంగాణ సమాజంలో పోరాడిన అసలైన తెలంగాణ పోరాట యోధుడు మధు యాష్కీ గౌడ్ అని అన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యునిగా పార్లమెంట్ పరిధిలోని నియోజక వర్గల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఇప్పుడు తెలంగాణ సమాజంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అవినీతిని ఎండగడుతూ సామాజిక తెలంగాణకై పోరాడుతున్న బలహీన వర్గాల నాయకుడు మధు యాష్కీ అని అన్నారు. ఈ జన్మదినం సందర్భంగా మధు యాష్కీ గౌడ్ రాజకీయంగా మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ ఎండీ నయీం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు పెరుమండ్ల సత్యం, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, మధు యాష్కీ యువసేన జిల్లా అధ్యక్షుడు రేండ్ల శ్రీనివాస్, మరియు కాంగ్రెస్ నాయకులు ఏర్దండి మోహన్ రెడ్డి, ఎండీ జనీల్, ఎండీ రిహాన్, ఎండీ నజ్జు, ముస్విత్, రెండ్ల వెంకటేష్, అయుబ్, ఎంబెరి సత్యనారాయణ, శ్రీరాముల అమరేందర్, అబ్బు, బారి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి నవీన రాఘవేందర్ రెడ్డి దంపతుల పెళ్లిరోజు వేడుకలు




వెల్దండ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 15

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి నవీన రాఘవేందర్ రెడ్డి దంపతుల పెళ్లిరోజు వేడుకలను వెల్దండ మండల కేంద్రంలో గురువార ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుంకిరెడ్డి నవీన రాఘవేందర్ రెడ్డి దంపతులు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.కల్వకుర్తి నియోజకవర్గానికి మరెన్నో సేవలను అందించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్యమాజీ ఎంపీటీసీ హనుమంతు నాయక్ మాజి సర్పంచ్ లాలు నాయక్ నాయకులు గోపాల్ నాయక్ వెంకట్ నాయక్ కొండల్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సభావాత్ రమేష్ నర్సింగ్ జయరామ్ శ్రీనివాస్ జగన్ కొండల్ మహేష్ రాహుల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం అధికారి ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

డిండి డిసెంబర్ 15 వార్త మిర్రర్ :



డిండి మండలంలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం అధికారి ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి ని సమాచార కొరకుసమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)

సమాచారం కోసం దరఖాస్తు సెప్టెబరు 09 న సమాచారం ఇవ్వాలని కోరారు.. సమచారం ఇవ్వనందున మొదటి అప్పీల్ డీఈఓ కి పెట్టిన అక్టోబర్ 31 సమాచారం మేరకు డీఈఓ కార్యాలయం నుండి మెమో పంపించిన నవంబర్ 22 వరకు సమాచారం ఇవ్వలని సూచించారు.అయిన సమచారం ఇవ్వడానికి భయపడుతున్న ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం అధికారి ప్రిన్సిపాల్ కరుణాకర్ రెడ్డి . ఈ విషయంపై అధికారికి అప్పీల్ చేసిన సమాచార హక్కు చట్టం(ఆర్టీఐ)-2005 తుంగలోతొక్కుతున్న అధికారులు..డిండి మండల కేంద్రములో తెలంగాణ మోడల్ స్కూల్ %G% కాలేజీ ప్రిన్సిపాల్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని "సమాచార హక్కు ప్రచార సమితి(ఆర్టీఐ)-2005 తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అధికారులను కోరారు..

# తెలంగాణ ఉద్యమకారిణి కుటుంబానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి అండ

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

మహేశ్వరం నియోజకవర్గము సరూర్ నగర్ కు చెందిన ఉద్యమకారిణి సుధ కూతురు కు ఎంబీబీఎస్ లో సిటు. రావడం జరిగింది

.మంచి ర్యాంక్ తో ఎంబీబీఎస్ లో సీటు సాధించిన ఓ విద్యా కుసుమానికి మంత్రి అండగా నిలిచారు ఇంద్రన్న ట్రస్ట్ ద్వారా లక్ష రూపాయల సహాయం అందించారు. ఫీజు నిమిత్తం లక్ష రూపాయలు అందజేసిన యువ నేత,ఇంద్రన్న ట్రస్ట్ చైర్మన్ కార్తీక్ రెడ్డి. మాట్లాడుతూ ఇటీవల సరూర్ నగర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారిణి ప్రస్తుత బిఆర్ఎస్ నాయకురాలు సుధ కూతురు వెన్నెలను మంత్రి అభినందించారు.ఫీజుకు సంభందించి మంత్రి దృష్టికి తీసుకురాగా అప్పుడే సహాయం ప్రకటించారు. ఈ మేరకు ఫీజుకు సంభందించిన లక్ష రూపాయల చెక్ ను ఇంద్రన్న ట్రస్ట్ చైర్మన్ కార్తీక్ రెడ్డి సుధ కు అందజేసారు.ఈ సందర్భంగా సుధ విద్యాశాఖ

మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.



# చర్లపల్లి డివిజన్లో అడుగడుగునా సమస్యలే





**పట్టించుకోని అధికారులు,ప్రజా ప్రతినిధులు**

మురికి కూపాలుగా కాలనీలు

కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్15: చర్లపల్లి డివిజన్లో అడుగడుగున సమస్యలు రాజ్యమేలుతున్నాయని, కాలనీలు మురికి కూపాలుగా మారాయని సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి విమర్శించారు.గురువారం చర్లపల్లి డివిజన్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు.చర్లపల్లి డివిజన్లో ఇందిరా గృహకల్ప కాలనీలో సమస్యలపై విస్తృతంగా పర్యటించిన సమస్యలు పరిష్కరించడంలో అటు రాష్ట్ర ప్రభుత్వం ఇటు ఉప్పల్ ఎమ్మెల్యే పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు.ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఇందిరా గృహకల్ప కాలనీలో పర్యటిస్తూ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని. ఇండ్ల మధ్యల డ్రైనేజీ నీరు పొంగిపొర్లడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తద్వారా ప్రజలకు డెంగ్యూ, మలేరియా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

కాలనీలో చాలా కాలంగా బ్లాక్ 1నుండి 17బ్లాక్ చర్చి వరకు డ్రైనేజీ పైప్లైన్1,1/2 ఫీట్ పైపులైనే ఉండడం వలన డ్రైనేజీ నీరు కాలనీలలో పొంగిపొర్లుడుతుంది.కాలనీలో బ్లాక్19నుండి50 వరకు బ్లాక్ టు బ్లాక్ మధ్యన సిమెంట్ రోడ్డు లేకపోవడంతో చెత్తాచెదారంతో నిండిపోయి పందులు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. కాలనీలో పేద విద్యార్థులకు చదువుకోవడానికి అంగన్వాడి స్కూల్ ఏర్పాటు చేయాలని,వాటర్ ట్యాంక్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని,

డిమాండ్ చేశారు.ఇందిరా గృహకల్ప కాలనీ విస్తీర్ణ కొరకు సర్వే చేయాలనీ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన పట్టించుకోని అధికారులు తద్వారా ప్రైవేట్ వ్యక్తులు కాలనీ స్థానాలని కబ్జా చేసి ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .కాలనీలో 6000 మంది నివాసం ఉంటున్న బస్తీ వాసులకు బస్తి దవాఖాని లేక పోవడం,కాలనీలో నిరుపయోగంగా పడి ఉన్న వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ ని



పునర్దించకపోవడం,అధికారులకు పనితనానికి నిదర్శనం అన్నారు.ఇందిరా గృహకల్ప కాలనీ ప్రజలన్నా వారి సమస్యల అన్న స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడంలేదని అలాగే డివిజన్ కార్పొరేటర్ కూడా పట్టించుకోకపోవడం చాలా దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.జోనల్, డిప్యూటీ కమిషనర్,అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ హెల్త్ డాక్టర్ స్వప్నతో మాట్లాడి త్వరితగతిన ఇక్కడి సమస్యలన్నిటిని పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున బస్తీ వాసులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని రాగిడి లక్ష్మారెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇందిరా గృహకల్ప కాలనీ ప్రెసిడెంట్ రోశయ్య గౌడ్,కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్, నాయకులు పత్తి కుమార్,ప్రధాన కార్యదర్శి ముస్తాక్ అహ్మద్,వెంకట్ గౌడ్,శ్యామ్,వంజరి సంతోష్,నరేష్,ఎండి రిజ్వాన్,సాయిబాబా,శ్రావణ్, రియాజ్,అజిస్,మజీద్ తదితరులు పాల్గొన్నారు

## జూపల్లి మాజీ సర్పంచ్ కీ “శే నకినమోని జంగయ్య యాదవ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 15**

కల్వకుర్తి చారగొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వెంకటయ్య యాదవ్ తండ్రి జూపల్లి మాజీ సర్పంచ్ కీ “శే “నకినమోని జంగయ్య యాదవ్ ప్రథమ వర్ధంతి కి హాజరై ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, వారు మాట్లాడుతూ జంగయ్య యాదవ్ గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్, పెద్ద పూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్,,నర్సింహా, చలిచీమల సతీష్, వరికుప్పల రాజశేఖర్, వడ్డెమోని శివకుమార్, సుమన్ నాయక్,గుజ్జరి గోపి,జూపల్లి మల్లేష్, కిరణ్, మల్లేష్ యాదవ్,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు..

## శుభకార్యాలకు హాజరైన.. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల వార్తా మిర్రర్:



నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో... నియోజకవర్గ పరిధిలోని చిట్యాల కనకదుర్గ గుడి చైర్మన్ శీల సత్యనారాయణ కుమార్తె వివాహా నిశ్చితార్థం కార్యక్రమంలో పాల్గొని, ఆశీర్వదించిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మరియు చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వికలాంగుల సంక్షేయమే- తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం.



**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 15.**

వికలాంగుల ఆత్మీయ సమ్మేళనంలో కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

మెట్టుపల్లి పట్టణంలోని మహాజన్ గార్డెన్స్ లో జరిగిన వికలాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.

ఇట్టి సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 3,016 రూపాయలు పింఛన్ దేశంలోనే ఎక్కడ లేదని, ఎకనామిక్ రిహాబీటిషన్ స్కీమ్ క్రింద లోన్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలియచేసారు. ఉపకారణాల పంపిణీ (స్కూటీలు, బ్యాటరీ సైకిల్ ) పథకం ద్వారా చాలా మంది వికలాంగులకు అందచేసామని, సంకలాంగులు వికలాంగులను పెళ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మి తోపాటు 1,25,000 రూపాయల రివార్డ్ అందచేస్తున్నామని తెలిపారు. బస్సు పాసుల రాయితీ ( సగం ధర టికెట్లు) మరియు బీసీ,ఎస్సీ స్టడీ సర్కిల్స్ లో వికలాంగులకు ఉచిత కోచింగ్ ముఖ్యమంత్రి అందజేస్తున్నారని తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ముఖ్యమంత్రి సంక్షేమం గురించి ఆలోచించే వ్యక్తి అని కొనియాడారు.



## సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాసరెడ్డి



**కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 15**

నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామ మాజీ సర్పంచ్ రాకేష్ శర్మ ఇంట్లో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతం మహొత్సవ కార్యక్రమంలో పాల్గొని నవదంపతులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో కల్వకుర్తి బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్,పెద్దపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, శేఖర్, వడ్డెమోని శివకుమార్, సుమన్ నాయక్, గుజ్జరి గోపి, తదితరులు ఉన్నారు.

## సిసి రోడ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్.



**....బానోత్ సుజాత నాయక్**

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

హస్తినాపురం డివిజన్ లో గల శ్రీ రమణ కాలనీ పేస్ 2 లో కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పర్యటించడం జరిగింది అక్కడ జరుగుతున్న సిసి రోడ్ పనులను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా కాలనీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యంగా తాగునీటి వసతికై పైప్ లైన్ మంజూరు చేయించాల్సిందిగా కోరడం జరిగినది దీనికి స్పందించిన కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ మాట్లాడుతూ త్వరలోనే తాగునీటి పైప్ లైన్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి రామచంద్రనాయక్ కీటు యాదవ్ స్థానిక కాలనీ వాసులు సంక్షేమ సంఘం నాయకులు సురేష్ రెడ్డి రమేష్ యాదవ్ బ్రహ్మచారి ఆంజనేయులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సగర క్రికెట్ టోర్నమెంట్ గ్రౌండ్ ని పరిశీలించిన సగర సంఘం నాయకులు

**యాదాద్రి వార్త మిర్రర్**



తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం ఆధ్వర్యంలో సగర క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 22 23 24 తేదీలలో మూడు రోజులపాటు కీసర ఔటర్ రింగ్ రోడ్ దగ్గర హైదరాబాద్లో నిర్వహించబడుతున్న క్రికెట్ గ్రౌండ్ ని పరిశీలించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరెక్క సత్యం కోశాధికారి సందుపట్ల రామ్ సాగర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్ద బుద్ధుల సతీష్ ప్రధాన కార్యదర్శి మార్గ సురేష్ సంయుక్త కార్యదర్శి సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



**కడ్తాల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 15**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు మధారం మహేష్ గౌడ్ చెల్లలు ఎంగేజ్మెంట్ లో హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో కడ్తాల్ జడ్పీటీసీ దశరత్ నాయక్,ఉమ్మడి మండలల పి ఏ సీ ఎస్ చైర్మన్ గంప వెంకటేష్,ఆసిప్ ఆలీ,ఈర్షద్, సుమన్ నాయక్, శ్రీను, తదితరులు ఉన్నారు..

## మధుయాష్కీ గౌడ్ మాజీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు జన్మదిన సందర్బంగా.

**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 15.**



కోరుట్ల మండలం లోని చిన్నమెటపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో. పదో తరగతి విద్యార్థిని విద్యార్థుల కు .నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేసిన.కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రాజగంగారం.మాజీ ఉపసర్పంచి.మహ్మద్ రహీం.రసమల్ల రాజనర్సయ్య.నర్సయ్య.అడ్డిగా లక్ష్మన్.ఆర్మురి దేవయ్య.రాజు.శ్రీకాంత్.మల్లయ్య. మణి. తదితరులు పాల్గొన్నారు

## హరితహారం అటవీ పరిరక్షణలో రాష్ట్రంలో పచ్చదనంతో నిండి ఉంది



**తాజ్పూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్**
**యాదాద్రి వార్త మిర్రర్**

తెలంగాణలో పచ్చదనాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఫలితాలను ఇస్తున్నాయని హరితహారం అటవీ పునరుద్ధరణ పల్లె ప్రగతి కార్యక్రమాలు రాష్ట్రంలో అడవి విస్తరణ పచ్చదనం పెరిగినందుకు ఎంతగానో దోహద పడ్డాయి ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించి పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం హరిత తెలంగాణ పురోగతిని కేంద్రం వివరించింది అని అన్నారు..

## గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి



**తాజ్పూర్ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష**
**యాదాద్రి వార్త మిర్రర్:**

గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎన్ని నిధులైన సమకూరుస్తానని గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు ఉప సర్పంచ్ ర్యాకల సంతోష అండర్ డ్రైనేజీ వీధి దీపాలు గ్రామంలోని పాఠశాలల మౌలిక వసతులు నిర్మాణపు పనులు నాణ్యతతో చేసి ప్రజలకు దుబాటులోకి తెస్తామని అన్నారు..

## కాంగ్రెస్ పార్టీ వార్ రూం పైన పోలీసుల దాడిని ఖండిస్తున్నా:::రమావత్ సేవ నాయక్

**కొండమల్లేపల్లి డిసెంబర్ 15 వార్త మిర్రర్ ::::**



స్థానిక కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు రమావత్ సేవ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ వ్యూహాకర్త సునీల్ కనుగోలు కార్యాలయంపై పోలీసుల దాడి,సీజ్ చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా,

కాంగ్రెస్ పార్టీ వార్ రూంలో పోలీసుల పెత్తనం ఏంటని వారు ప్రశ్నించారు.

కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళు ్తంటే పోలీసులు ఇలా వ్యవహరించడం దారుణమని వారు పేర్కొన్నారు .

ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని భయంతోనే కార్యాలయంపై దాడి చేయడంతో పాటు భయభ్రాంతులకు గురి చేయడం వంటి చర్యలను ఖండిస్తున్నామని వారు అన్నారు.

## కాషాయ మయమైన కరీంనగర్ బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**



రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర - ముగింపు సభక ఎస్ ఆర్ ఆర్ కాలేజీ గ్రౌండ్ కరినగర్ సభకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీగా బీజేపీ శ్రేణులు తరలివచ్చారు ఈ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాశ్ నడ్డా ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.

అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ బండి సంజయ్ నాయకత్వంలో ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం చేసినందుకు బిజెపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు ఈ సందర్భంగా బీజేపీ అభిమానులు కాషాయం రంగు ఒంటిపై పులుముకొని పార్టీ జనానికి ఘన స్వాగతం పలికారు.

## ప్రతి ఒక్కరు కష్టించి ఇష్టం తో పనిచేయాలి



**రాబోయే ప్రభుత్వం మనదే ... బండి సంజయ్**

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ 5 వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా ఉదయం బిజెపి మాహేశ్వరం అసెంబ్లీ నేత మాజీ సింగిల్విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి మిత్రుల తో కలిసి5 వ విడత ప్రజా సంగ్రామ యాత్ర జయప్రదం కావడం తో శుభాకాంక్షలు తెలిపి శాలువ కప్పి సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా బండి సంజయ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ గెలుపే ద్యేయంగా ప్రతి ఒక్కరు కష్టించి ఇష్టం తో పనిచేయాలని అన్నారు టికెట్లు అనేవి జాతీయస్థాయిలో నిర్ణయాలు ఉంటాయి అన్ని వారి నియోజకవర్గంలో ఉన్న బలబాలలు గా సర్వేలతో జరుగుతాయి అన్నారు కొత్త పాత వాళ్ళఅందరికి న్యాయం చేస్తాం బీజేపీ ని అధికారంలోకి తేవడమే ముఖ్యం లక్ష్యం అని అన్నారు ఈ .కార్యక్రమంలో జి సుభాష్ చందర్ భాస్కర్ లక్ష్మణ్ మధు మొహన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# సివిల్ సప్లైస్ హమాలి కార్మికుల రెండవ రోజు సమ్మె

**జిల్లా వ్యాప్తంగా రెండవ రోజు ఏఐటియుసి సమ్మె**
**దేవరకొండ డిసెంబర్ 15 వార్త మిర్రర్ :**




సివిల్ సప్లై హమాలి కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని ఏఐటియుసి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఏఐటియుసి సివిల్ సప్లైస్ కార్పోరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ రెండవ రోజు సమ్మెను దేవరకొండ సివిల్ సప్లై గోడౌన్ ముందు సమ్మె ధర్నా నిర్వహించడం జరిగింది.లిగిరిజన సమాఖ్య రాష్ట ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్య నాయక్,ఏఐటియుసి జిల్లాఅద్యక్షులు నూనే రామస్వామి, ప్రధాన కార్యదర్షి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సివిల్ సప్లై కార్పొరేషన్ కార్మికుల వేతన ఒప్పందం డిసెంబర్ 2021 తో ముగిసిన జనవరి ఒకటో తేదీ నుండి నూతన ఒప్పందం అమల్లోకి రావలసి ఉన్న నేటికీ ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. యూనియన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సివిల్ సప్లై కార్పొరేషన్ పైన ఒత్తిడి చేసిన సందర్భంలో గత ఆగస్టు నెలలో రాష్ట్ర కమిషనర్ కార్యాలయంలో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో చర్చలు జరిగి ఒప్పందం కుదిరింది. కుదిరినటువంటి ఒప్పందం జీవో రూపంలో రావలసిన 4 నెలలుగా జీవో ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేయడానికి నివసిస్తూ నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె ప్రారంభమైందని అన్నారు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా ఒప్పుకున్న ప్రకారం జీవో విడుదల చేసి సమ్మె విరమింప చేయాలని కోరారు నిత్యవసర సరుకులు ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నే హమాలీల రేట్లు పెంచకుండా తాత్సారం చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. హోమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో విడుదల చేసే వరకు సమ్మే నిరవధికంగా కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి డివిజన్ అద్యక్షులు నూనే వెంకటేశ్వర్లు సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు,అంజి, మహేష్,శ్రీను,రమేష్,శివ,అనిల్,నగేష్, ఎన్ వెంకటయ్య,లింగం, రమేష్,సాయి,చంటి శ్రీకాంత్ ,శ్రీశైలం ,బి మహేష్, వెంకన్న, రాములు,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి చిన్నారెడ్డి



**వార్త మిర్రర్ పెబ్బేరు.**

పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో సహారా పంక్షన్ హాలులో గురువారం జరిగిన శుభకార్యక్రమంలో మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు.

వల్లపురెడ్డి రాజేశ్వర్ రెడ్డి కుమార్తె,రణధీర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ సోదరి వివాహ వేడుకకు ఆయన పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,సినియర్ నాయకులు నరేందర్,ఎస్సి సెల్ జిల్లా కోశాధికారి ధూపం సర్వేష్, హేమంత్ రెడ్డి,గంధం ఆంజీ,పర్మారాముడు,పురుషోత్తం,పట్టణ పెద్దలు రమణ,ఐజాక్ తదితరులు పాల్గొన్నారు

## ఆమనగల్లు టిఆర్ఎస్వి మండల నూతన అధ్యక్షులు గా నియమితులైన నేనావత్ కళ్యాణ్



**వార్త మిర్రర్ ఆమనగల్**

రంగారెడ్డి జిల్లా అమంగల్ టి ఆర్ ఎస్ వి మండల నూతన అధ్యక్షులుగా నేనావత్ కళ్యాణ్ నియమితులైనారు

కళ్యాణ్ నాయక్ ను సన్మానించిన ఆమనగల్లు మున్సిపల్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్ ...

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ యువనాయకుడు వరికుప్పల రాజశేఖర్, ఖలీం, టిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్... తదితరులు పాల్గొన్నారు

# ఏబివిపి ఆధ్వర్యంలో రాస్తారోకో

**ప్రభుత్వ కళాశాలలో సమీకృత మార్కెట్ ను నిర్మాణాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ ::::**
**దేవరకొండ డిసెంబర్ 15 వార్త మిర్రర్ ::::**



ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలుర జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి స్థలంలో మార్కెట్ యార్డ్ ని విరమించుకోవాలని ఏబివిపి జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లమల్ల గోపీచంద్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.నల్గొండ జిల్లాను దత్తత తీసుకుంటున్న కేసీఆర్ ఈ విధంగా దత్తత తీసుకోవడం కళాశాలకు చెందిన స్థలంలో విద్యార్థులు ఆటలాడవకోడానికి వీలులేకుండా,అందులోనే రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ యార్డ్ కట్టడాలు నిర్మించి విద్యార్థుల జీవితాలతో ఆటాడుకున్నట్లు అని వాపోయారు.కళాశాల విద్యార్థులు చాలా ఇబ్బందికరమైనటువంటి వాతావరణం కళాశాలలో చదువుకుంటున్న అవరణలో కూరగాయల మార్కెట్, చాపల మార్కెట్ ను నిర్మించడం వల్ల చదువుకునే విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాశాల ప్రాంగణంలో కూరగాయల మార్కెట్ చేపల మార్కెట్ ఏర్పాటుచేస్తే ప్రాగణంలో దుర్వాసన, కుళ్లిపోయిన కూరగాయలు,పందులు, వీటి అన్నిటివల్ల కళాశాల లో పెద్ద ఎత్తున్న చెడు వాసనలు వెదజల్లే ఉంటాయి. ఈ స్థలంలో మార్కెట్ ప్లాన్ చేస్తే విరమించుకోలేదంటే ఏబీవీపీ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ జిల్లా కన్వీనర్ కొత్త అఖిల్ నగర జాయింట్ సెక్రెటరీ రాకేష్ సంతోష్ నగర ఉపాధ్యక్షులు మధు మోతిలాల్ సోషల్ మీడియా శ్రీకాంత్,అనిల్,నవీన్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు...

# ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్

- ఎంఈఓ చంద్రుడు నాయక్
- క్లాస్మేట్ క్లబ్ సేవలు అభినందనీయం
- మండల స్థాయి ఆంగ్ల పోటీ విజయవంతం

నాగర్ కర్నూల్ జిల్లా

తెలకపల్లి వార్త మిర్రర్ 15/12

తెలకపల్లి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తున్నామని మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ అన్నారు గురువారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మండల క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయి ఆంగ్ల పదజాల పరీక్ష పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లాస్మేట్ క్లబ్ ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి పెరిగి పోటీ తత్వం ఏర్పడి నైపుణ్య విద్య సాధిస్తారని అన్నారు మొత్తం 14 పాఠశాలల నుండి మొత్తం 38 మంది విద్యార్థులు హాజరు హాజరై తమ ప్రతిభను చాటారు విజేతలైన వారికి బహుమతులు అందజేసినట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గౌరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ , క్లాస్మేట్ క్లబ్ సభ్యులు శివప్రసాద్ , ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసిన



**నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**యాదాద్రి వార్త మిర్రర్**

ఢిల్లీ నుండి తిరిగి వస్తూ విమానాశ్రయంలో కలిసిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ విమానాశ్రయంలోనే కేక్ కట్ చేయించారు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సహచర ఎమ్మెల్యేల సమక్షంలో జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు

## ప్రజా సమస్యలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం



**హుజూర్ నగర్ డిసెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి**

ప్రజా సమస్యలపై జాతీయ బీసీ సంక్షేమ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని ఆ సంఘం హుజూర్ నగర్

నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలో బీసీ సంఘం ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పనిచేస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కమిటీలు నిర్మాణం పూర్తి చేసి తద్వారా గ్రామ కమిటీ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప చేపూరి నరసింహా చారి కర్ని కృష్ణ కొత్తూరి బ్రహ్మాచారి నందిగామ ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధు యాష్కి జన్మదిన వేడుకలు

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**



టి పి సి సి ప్రధాన కమిటీ చైర్మన్ మధు యాష్కి జన్మదిన సందర్భంగా రంగారెడ్డి జిల్లా మీర్పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి మీర్పేట్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటరలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మధు యాష్కి గౌడ్ నివాసంలో కేక్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధు యాష్కి సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ వెంకటేష్ ధరావత్ స్వామి నాయక్ బావోజు సిద్దేశ్వర చారి గడ్డం రవిశంకర్ యాదవ్ కే విక్రం రావు మనోజ్ సంపత్ శ్రీహరి సంపత్ నల్ల కిషోర్ శివానంద్ కిరణ్ సప్తగిరి వెంకట్ రామకృష్ణ రాఘవేందర్ మనోహర్ బీమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్ లో ప్రారంభమైన రెడ్ బకెట్ బిర్యానీ



**నాచారం,వార్త మిర్రర్,డిసెంబర్15:**

హైదరాబాద్ నగరం బిర్యాని కి స్పెషల్ అని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు.మల్లా పూర్ ప్రధాన రహదారి నోమ ఫంక్షన్ హాల్ సమీపంలో రెడ్ బకెట్ బిర్యానీ రెస్టారెంట్ ను గురువారం రాత్రి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హెూటల్ రంగంలో క్వాలిటీ క్వాంటిటీ ఉన్నట్లయితే వ్యాపారంలో రాణించగలుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మల్లేష్,శేఖర్,నాచారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,రాంకీ బండి నిర్వాహకులు మనోహర్ రెడ్డి,భరత్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు తాండ వాసుదేవ్ గౌడ్, లక్ష్మీనారాయణ,శ్రీనివాస్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ప్రచార రథాలను ప్రారంభించిన టిడిపి నాయకులు

**హుజూర్ నగర్ డిసెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి**



తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 21న నిర్వహించే బహిరంగ సభ విజయవంతం చేయాలని ప్రచారం నిమిత్తం హుజూర్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాలలో గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను అభిమానులను నాయకులను ఆహ్వానిస్తూ రెండు ప్రచార ప్రధాన రథాలను ఏర్పాటు చేయగా గురువారం ఈ ప్రచార రథాలను తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషిపతి టిడిపి ముఖ్య నాయకులు మండవ వెంకటేశ్వర్లు, మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు మాలోతు నాగు నాయక్ గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కేసరి నాగయ్య ముదిరాజ్ కార్మిక సంఘం జిల్లా ప్రెసిడెంట్ కొమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్ మేకల రామారావు యాదవ్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మీసాల సైదులు బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గుండు వెంకటేశ్వర్లు గౌడ్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చింతా వెంకటేశ్వర్లు జింకల కృష్ణ ముదిరాజ్ విద్యార్థి సంఘం నాయకులు యువత నాయకులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం



**హుజూర్ నగర్ డిసెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి**

ప్రజా సమస్యలపై జాతీయ బీసీ సంక్షేమ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేస్తామని ఆ సంఘం హుజూర్ నగర్

నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు అన్నారు. గురువారం హుజూర్ నగర్ పట్టణంలో బీసీ సంఘం ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పనిచేస్తుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో ప్రజా సమస్యలపై పోరాడుతామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల కమిటీలు నిర్మాణం పూర్తి చేసి తద్వారా గ్రామ కమిటీ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప చేపూరి నరసింహా చారి కర్ని కృష్ణ కొత్తూరి బ్రహ్మాచారి నందిగామ ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 70వ వర్ధంతి



**హుజూర్ నగర్ డిసెంబర్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి**

హుజూర్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యం లో పొట్టిశ్రీరాములు 70 వర్ధంతి పురస్కరించుకొని స్థానిక కన్యకా పరమేశ్వరి భవన్ (సత్రం ) లో వారి ఫోటో కి పూల దండలు సమర్పించి ఘనంగా నివాళులర్పిం చినారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓరుగంటి నర్సింహా రావు , సెక్రటరీ పొలిశెట్టి లక్ష్మినర్సింహా రావు, వైస్ ప్రెసిడెంట్ 4వ వార్డు కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరావు , ఓరుగంటి మట్టయ్య , ఏలూరి రాంబాబు, గుండా శ్రీనివాస్, మాశెట్టి గణేష్ , గుండా సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు మద్రాసు రాజధానిగా వుండే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు మద్రాసులో 1952 అక్టోబర్ 19న బులుసు సాంబమూర్తి ఇంట్లో నిరాహారదీక్ష ప్రారంభించాడు. చాలా మామూలుగా ప్రారంభమైన దీక్ష, క్రమంగా ప్రజల్లో అలజడి రేపింది. ఆంధ్ర కాంగ్రెసు కమిటీ మాత్రం దీక్షను సమర్ధించలేదు. ప్రజలు మాత్రం శ్రీరాములుకు మద్దతుగా సమ్మెలు, ప్రదర్శనలు జరిపారు. ప్రభుత్వం మాత్రం రాష్ట్రం ఏర్పాటు దిశగా విస్పష్ట ప్రకటన చెయ్యలేదు.చివరికి 1952 డిసెంబర్ 15 అర్ధరాత్రి పొట్టి శ్రీరాములు తన ఆశయసాధనలో ప్రాణాలర్పించి అమరజీవి అయ్యాడు. ఆగ్రహావేశులైన ప్రజలు హింసాత్మకచర్యలకు పాల్పడ్డారు. మద్రాసులో జరిగిన ఆయన అంతిమ యాత్రలో నినాదాలతో ప్రజలు ఆయన త్యాగనిరతిని కొనియాడారు. తదుపరి జరిగిన పరిణామాలలో మద్రాసు నుండి విశాఖపట్నం వరకు ఆందోళనలు, హింస చెలరేగాయి. పోలీసు కాల్పుల్లో ప్రజలు మరణించారు. చివరికి డిసెంబర్ 19న ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేస్తూ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటన చేసాడు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**



దేశ ఐక్యతే అసలైన స్వసంత్రమని నమ్మిన గొప్ప దేశభక్తుడు తన సాహసోపేత నిర్ణయాలతో దేశాన్ని ఐక్యంగా నిలిపిన ధీరశాలి దిగ్గజ వ్యక్తిత్వం దూర దృష్టి గల నాయకత్వం కల్గిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని

తొలి హెూం శాఖ మంత్రిగా భరతావానికి సేవలందించిన ఆ మహానుభావుని వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ ముద్దగోని రామ్మోహన్ గౌడ్

ఘన నివాళులు అర్పించారు

## కేసీఆర్ నిరకుంశ పాలనపై ఎక్కు పెట్టిన అస్త్రం బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర.

**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్**



ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర చివరి రోజు కరీంనగర్ ఎస్.ఆర్.ఆర్ కాలేజీ గ్రౌండ్స్ లో ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభలో పాల్గొన్న ఎల్.బి నగర్ బీజేపీ చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి చంపపేట్ డివిజన అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి

## హరితహారం అటవీ పరిరక్షణలో రాష్ట్రంలో పచ్చదనంతో నిండి ఉంది



**తాజ్పూర్ బిఆర్ఎస్ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్**

**యాదాద్రి వార్త మిర్రర్**

తెలంగాణలో పచ్చదనాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఫలితాలను ఇస్తున్నాయని హరితహారం అటవీ పునరుద్ధరణ పల్లె ప్రగతి కార్యక్రమాలు రాష్ట్రంలో అడవి విస్తరణ పచ్చదనం పెరిగినందుకు ఎంతగానో దోహద పడ్డాయి ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకరించి పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానం హరిత తెలంగాణ పురోగతిని కేంద్రం వివరించింది అని అన్నారు

## ఢిల్లీలో ముఖ్యమంత్రి కేసీఆర్ను కలిసిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యడ్మా సత్యం



**కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 15**

కల్వకుర్తి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం లో భాగంగా నేడు ఢిల్లీ లో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు బి ఆర్ ఎస్ జాతీయ అద్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని మర్యాద పూర్వకంగా కలిసిన యువ నాయకుడు కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి



**అమనగల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 15**

హైదరాబాద్ నాగోల్ లోని కళ్యాణ వేదిక గార్డెన్లో తలకొండపల్లి మండల్ రంగారెడ్డి జిల్లా చుక్కాపూర్ గ్రామపంచాయతీ చెందిన ఎమ్మిరెడ్డి రంగారెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనంత్ రెడ్డి, పి ఏ సీ ఎస్ వైస్ చైర్మన్ సత్యం, ఆమనగల్ టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కన్వీనర్ పత్య నాయక్, చెన్నారం సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కన్వీనర్ ఉపాధ్యక్షులు భాస్కర్, రైతు అధ్యక్షులు రాములు యాదవ్, రూప వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి చికెన్ షాప్ ను ప్రారంభించిన జడ్పీ ఇంచార్జ్ చైర్మన్ బాలాజీ సింగ్ టాగూర్



**కల్వకుర్తి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 15**

కల్వకుర్తి నియోజకవర్గం చారకొండ మండలం, జూపల్లి గ్రామంలో క్రీ" శే నకిన మోని జంగయ్య యాదవ్ ప్రథమ వర్ధంతి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి, సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్, పి ఏ సీ ఎస్ చైర్మెన్ గురువయ్య గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో, కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించి, కుటుంబ సభ్యులకు కలిసి ముందుకు సాగుదామని తెలిపినారు. తదుపరి చారకొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడ్డ రాంరెడ్డి చికెన్ మార్కెట్ షాప్ ముఖ్య నాయకులతో కలిసి ప్రారంభించి ,షాప్ ఓనర్ ని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేల కొనుగోలు కేసుపై హైకోర్టులో కీలక వాదనలు




**హైదరాబాద్:** ఎమ్మెల్యేల కొనుగోలు కేసు )పై హైకోర్టులో కీలక వాదనలు జరిగాయి. సీఎం కేసీఆర్ రిలీజ్ చేసిన వీడియోలపై పిటిషనర్ల అభ్యంతరం తెలిపారు. ఫామ్??హౌస్ ) ఎపిసోడ్ వీడియోలు, ఆడియోలు దర్యాప్తు దశలోనే లీక్ అవ్వడంపై పిటిషనర్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ బయటపెట్టిన ఫుటేజ్?ను పిటిషనర్ కోర్టుకు సమర్పించారు. హై ప్రొఫైల్ కేసులో దర్యాప్తు మధ్యలోనే ఆధారాలు ఎలా బయటకు వెళ్లాయని పిటిషనర్లు పేర్కొన్నారు. ఏసీబీతో ఎందుకు విచారణ జరిపించలేదని పిటిషనర్లు అన్నారు. సెక్షన్ 17 ప్రకారం మెట్రోపాలిటన్ ఏసీపీ స్థాయి అధికారి పీసీ యాక్ట్ కేసులను విచారించవచ్చని అడ్వకేట్ జనరల్ తెలిపారు. 2003లో ఏసీబీ పరిధిని నియమిస్తూ జీఓ జారీ చేశారని పిటిషనర్లు పేర్కొన్నారు. 2003 నుంచి నమోదైన పీసీ యాక్ట్ కేసులన్నీ.. ఏసీబీనే విచారించాలని జీవో ఉందని పిటిషనర్ గుర్తుచేశారు. సిట్ దర్యాప్తు సక్రమంగా లేదని కోర్టు?కు పిటిషనర్లు విన్నవించారు. అన్ని అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని.. శుక్రవారం తుది వాదనలు వింటామని హైకోర్టు పేర్కొంది.

## అమరావతిపై కేంద్రానికి ప్రశ్నల వర్షం



**ఢిల్లీ:** అమరావతి ) నిర్మాణంపై పార్లమెంటులో తెలుగు దేశం ఎంపీ గల్లా జయదేవ్ గళం విప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో స్మార్ట్ సిటీలో భాగంగా చేపట్టాల్సిన పనుల సంగతేంటని గల్లా ప్రశ్నించారు. ఒక్క ప్రాజెక్టును కూడా ఎందుకు పూర్తి చేయలేకపోయిందని కేంద్రాన్ని నిలదీశారు. ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోవడానికి సరైన కారణాలు చెప్పలేక కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ(%వీఱఅఱర్వతీ ఖఅఱశీఅ వీఱఅఱర్వతీ ఝతీసవవజూ రాఱఅస్త్రష్ట్ర ూబతీఱ%) తడబడ్డారు. అమరావతిలో మొత్తం 21 ప్రాజెక్టులు చేపట్టాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ.2046 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులను పూర్తి చేయాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. కేంద్రం వాటాగా రూ.488 కోట్లు కూడా విడుదల చేసిందని వెల్లడించారు. కేంద్రం నిధులిచ్చినా పెద్దగా చెప్పుకునే విధంగా అక్కడ పనులు మాత్రం జరగలేదని మంత్రి స్పష్టం చేశారు. పనులు పూర్తికాకపోవడానికి కారణాలను మాత్రం వివరించలేకపోయారు.

## హంతకుడికి గజమాలతో స్వాగతమా?



**అమరావతి:** దళితుడిని చంపిన అనంతబాబు ( కు గజమాల వేసి ర్యాలీగా తీసుకెళ్తారా..? అంటూ టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన మీడియాతో మాట్లాడారు. "ఓ దళితుడ్ని హత్య చేసి అనంతబాబు జైల్లో ఉంటే శిలాఫలకాల మీద పేర్లు వేస్తారా..? జైలు నుంచి వచ్చే దాకా కొన్ని ప్రారంభోత్సవాలు కూడా ఆపేస్తారా..? అనంతబాబు సచ్చీలుడని చెప్పే ప్రయత్నం చేస్తారా..? దళితులు మా బంధువులు.. మేనత్త, మేనమామలని జగన్ గతంలో చెప్పారు. దళితుల పట్ల జగన్( కు బంధు ప్రీతి ఎలా ఉంటుంది..? జగన్‌తో చుట్టరికం ఉంటుందనుకుని ఓట్లేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ అసలు స్వరూపం బయటపడింది. అనంతబాబ ఓ దళితుడ్ని చంపి డోర్ డెలివరీ చేస్తే.. కేసు దర్యాప్తు చేయడానికి కూడా పోలీసులు ఇష్టపడ లేదు. ఓ పోలీస్ కానిస్టేబులును ఎంక్వైరీ చేయమంటే ఈపాటికి తేల్చేసేవారు. దళితుడ్ని హత్య చేస్తే తొమ్మిది సార్లు తప్పుడు ఛార్జ్‌షీట్లు దాఖలు చేస్తారా..? డ్రైవర్ సుబ్రమణ్యాన్ని అనంతబాబు ఎందుకు చంపారో ఇప్పటికీ తేల్చలేదు. సుబ్రమణ్యం వద్ద అనంతబాబు గుట్టు ఏముందో తేల్చారా..? ప్రభుత్వం అనంతబాబు పక్షమా..? హత్యకు గురైన దళితుడు సుబ్రమణ్యం పక్షమా..? కేసును సీబీఐకు అప్పగించాలని ప్రభుత్వం డిమాండ్ చేయాలి. అనంతబాబు బయటకు రావడంతో సుబ్రమణ్యం కుటుంబం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు. సుబ్రమణ్యం కుటుంబానికి.. దళిత సంఘాల నేతలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి. తలంచుకుని వెళ్లాల్సిన అనంతబాబు జైలు నుంచి రాగానే చేయి ఊపుతూ వెళ్తారా..? అనంతబాబు చేపట్టిన ర్యాలీ చూసి దళిత మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేల గుండెల్లో ముల్లు గుచ్చుకోలేదా..? దళిత మంత్రులు ఇంకా కేబినెట్‌లో ఉండడంలో అర్థం ఉందా..? సీఎం అనే ఇనుప పాదాల కింద దళితులను జగన్ తొక్కుతున్నారు. ఎంతో మంది దళితులని ఈ ప్రభుత్వం ఇబ్బందులు పెట్టింది. దళితులు.. జగన్ బంధువులైతే కిమ్మనకుండా ఎందుకుంటున్నారు..?." అని వర్ల రామయ్య నిలదీశారు.

## విమానాశ్రయంలోనూ సీఎం జనతాదర్శన్

**బెంగళూరు,** ధార్వాడ జిల్లా హుబ్బళ్లి తాలూకాలోని బైరి దేవరకొప్పలో బుధవారం నమ్మ



క్లినిక్ పథకాన్ని ప్రారంభించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ) ఏకంగా ఎయిర్‌పోర్టులోనే జనతాదర్శన్ కార్యక్రమం నిర్వహించారు. ఎయిర్‌పోర్టు అవతల వినతి పత్రాలతో కనిపించిన ప్రజలను చూడగానే సీఎం కొద్దిసేపు అక్కడే ఉండిపోయారు. వరుసగా ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తూ వారి సమస్యలను ఆలకించారు. సీఎం బొమ్మై ఇటీవల క్రమం తప్పకుండా బెంగళూరు ఆర్‌టీ నగర్‌లోని తన నివాసంలో జనతాదర్శన్ నిర్వహిస్తున్నారు. ఏ జిల్లా పర్యటనకు వెళ్లినా ప్రజల సమస్యలను ప్రత్యేకంగా ఆలకించి వినతి ప్రతాలను స్వీరించేందుకు కొంత సమయం కేటాయిస్తున్నారు. తాజాగా ఆయన ఎయిర్‌పోర్టులోనూ ఇదే సంప్రదాయాన్ని కొనసాగించారు.

# రైతుకు ధీమా ఇవ్వని పంటల బీమా

వాన,చలి, ఎండ లాంటి వాతావరణ పరిస్థితులకు ప్రభావితమవుతూ, ఎటువంటి ఆచ్ఛాదనా లేకుండా ఆకాశం కింద నేరుగా సాగే ఉత్పత్తి ప్రక్రియ వ్యవసాయం. వాతావరణం సహకరిస్తే రైతులకు ఇబ్బంది లేదు. కానీ ప్రకృతి వైపరీత్యాలు ముఖ్యంగా కరువులు, వర్షాభావ పరిస్థితులు, వడగండ్ల వానలు, పిడుగులు, భారీ వర్షాలు, వరదలు, తుఫాన్లు సంభవిస్తే పంట దిగుబడులు పడిపోవడం, రైతులు సమస్తం కోల్పోవడం, పండించిన పంట కూడా నాణ్యంగా లేక నష్టాల ఊబిలో కూరుకుపోవడం జరుగుతుంది. రైతుల నష్టాలను తగ్గించి భరోసా ఇవ్వాలనే లక్ష్య ప్రకటనతో దేశంలో 1972లో మొదటిసారి పంటల బీమా కార్యక్రమం రూపొందించి, పైలట్ గా అమలు చేశారు. 50ఏళ్లు గడిచిన తరువాత కూడా దేశంలో పంటల బీమా పథకాల పరిధిలోకి వచ్చిన సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య చాలా తక్కువ. రైతులకు అందిన నష్ట పరిహారం, ప్రయోజనాలు కూడా తక్కువే. పైగా ఈ పథకాలు కొన్ని పంటలకు, కొన్ని ప్రాంతాలకు పరిమితమయ్యాయి. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం 2016 ఖరీఫ్ నుంచి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని అట్టహాసంగా ప్రారంభించింది. ఈ పథకం అమలు ప్రక్రియలోకి ప్రైవేటు బీమా కంపెనీలను కూడా అనుమతించింది. నిర్దిష్ట మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. కానీ 2019%--%2020 నాటికే ఈ పథకాలు బలహీనతలను చాటుకున్నాయి. భారీ ప్రీమియం రేట్లతో ప్రైవేటు కంపెనీలను ఆకర్షించిన ఈ పథకాలు 50శాతం రైతులను కూడా బీమా పరిధిలోకి తీసుకురాలేకపోయాయి. రైతుల ప్రీమియం వాటా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రీమియం సబ్సిడీ వాటా మాత్రం వేల కోట్లకు చేరుకుంది. ఫలితంగా బీమా పరిధిలోకి వచ్చిన రైతులకు కలిగిన ప్రయోజనం తక్కువే అయినా, ప్రైవేటు, ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు మాత్రం వేల కోట్ల లాభాలను మూట కట్టుకున్నాయి. 2015%--%2016 గణాంకాల ప్రకారం దేశంలో 14 కోట్ల 60లక్షల మంది భూ కమతాలు ఉంటే, 2016%--%2017లో 5కోట్ల 83లక్షల మంది రైతులు బీమా పరిధిలోకి వచ్చారు. ఈ సంఖ్య 2019%--%2020 నాటికి 6కోట్ల 12లక్షల మందికి మాత్రమే పెరిగింది. 2016%--%17లో బీమా పరిధిలోకి వచ్చిన సాగు భూమి విస్తీర్ణం 5కోట్ల 61లక్షల హెక్టార్లు కాగా, 2019%--%2020 నాటికి అది 5 కోట్ల ఎకరాలకు పడిపోయింది. విస్తీర్ణం పడిపోయినా, రైతులు చెల్లించిన



ప్రీమియం వాటా మాత్రం రూ.4078 కోట్ల నుంచి 4502 కోట్లకు పెరిగిపోయింది. ఈ వాటా డబ్బుతో కలిపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నాలుగేళ్లలో బీమా కంపెనీలకు లక్షా 7 వేల 382 కోట్ల రూపాయలు ప్రీమియంగా చెల్లించాయి. కానీ ఈ కంపెనీలు రైతులకు చెల్లించిన పరిహారం కేవలం 92 వేల 878 కోట్ల రూపాయలు మాత్రమే. అంటే నాలుగేళ్లలో ఈ బీమా కంపెనీలు రూ.14,504 కోట్ల లాభాలను దండుకున్నాయి.రాష్ట్రంలో 2016%--%2017లో 9 లక్షల 74 వేల మంది, 2017%--%2018లో 10 లక్షల 96 వేల మంది, 2018%--%2019లో 7 లక్షల 99 వేల మంది, 2019%--%2020లో 10 లక్షల 33 వేల మంది రైతులు పంటల బీమా పరిధిలోకి వచ్చారు. రాష్ట్రంలో 60 లక్షల మంది రైతులు ఉన్నారని దృష్టిలో ఉంచుకుంటే, ఈ సంఖ్య ఎంత తక్కువో అర్థమవుతుంది. 2016%--%2017లో 8 లక్షల 24 వేల హెక్టర్లు బీమా పరిధిలోకి రాగా, 2019%--%2020 నాటికి కేవలం 11 లక్షల 34 వేల హెక్టార్ల పంటల సాగు మాత్రమే బీమా పరిధిలోకి వచ్చింది. అంటే మొత్తం 1 కోటీ 45 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణంలో చాలా తక్కువ భూమి మాత్రమే బీమా పరిధిలోకి వచ్చింది. పైగా మొదటి రెండేళ్ళు ఎంతో కొంత బీమా పరిహారం సమయానికి చెల్లించినా, 2018%--2019, 2019--%2020 సంవత్సరాల పరిహారం మాత్రం %--% ఇంకా కొన్ని సమస్యలు పెండింగులో ఉన్నప్పటికీ ఈ మధ్యనే రైతులకు అందింది. 2020 ఖరీఫ్ నుంచి రాష్ట్రంలో పంటల బీమా పథకాలు పూర్తిగా ఆగిపోయాయి. సీజన్ పూర్తి అయిన రెండు నెలల లోపే బీమా పరిహారం రైతులకు చెల్లించాలని మార్గదర్శకాలు ఉన్నప్పటికీ ఆ నియమం అమలు కావడం లేదు. పంటల బీమా పథకం అమలు చేయకపోవడమే కాదు, గత మూడేళ్లుగా ఇన్?పుట్ సబ్సిడీగా ఒక్క రూపాయి కూడా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయంగా అందించలేదు. ఈ విషయంలో రాష్ట్ర హైకోర్టు రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా అమలు చేయకుండా సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్లింది.అన్ని పంటలలో సాగు ఖర్చులు భారీగా పెరిగిపోయాయి. రైతులకు ఎంఎస్‌పి కూడా చట్టబద్ధ హక్కుగా అందడం లేదు. ప్రకృతి వైపరీత్యాలు ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి. కానీ పంటల బీమా కింద అందే పరిహారం కానీ, ఇన్?పుట్ సబ్సిడీగా అందే మొత్తాలు కానీ, రైతులకు జరిగే నష్టంలో 10 శాతం కూడా పూడ్చవు. పైగా ఈ బీమా పరిహారం, ఇన్?పుట్ సబ్సిడీ మొత్తాలు తప్పకుండా వాస్తవ సాగుదారులకే అందుతాయన్న గ్యారంటీ లేదు. కౌలు రైతులు, పోడు రైతులు, భూమిపై హక్కులు లేని మహిళా రైతులు ఈ పరిహారం అందక ఎక్కువ నష్టపోతున్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయి అనివార్యంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.రైతులకు పంట రుణాలు సకాలంలో అందకపోవడం, స్వయంగా ప్రీమియం చెల్లించడానికి రైతుల ఆదాయాలు అతితక్కువ ఉండడం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీమా కంపెనీలకు సకాలంలో ప్రీమియం చెల్లించకపోవడం, పంట దిగుబడులు అతి తక్కువగా ఉండడం, ఇండెమ్నిటి స్థాయి 80శాతంగా ఉండడం, పరిహారం చెల్లింపుకు ఏడేళ్ళ సగటుతో పంట సగటు దిగుబడులు లెక్కించడం, ఎక్కువ పంటలకు గ్రామం యూనిట్ గా పంటల బీమా పథకం అమలు కాకపోవడం వల్లా బీమా ప్రయోజనాలు రైతులకు అందడం లేదు.వాతావరణ పంటల బీమా పథకంలో కొన్ని పంటలు మాత్రమే ఉంటున్నాయి. వరి ధాన్యం కంకులు నీళ్ళలో ఎక్కువ రోజులు మునిగి ఉండి నష్టం జరిగినా బీమా పరిహారం అందడం లేదు. అడవి జంతువుల వల్ల జరిగే పంట నష్టాలను బీమా పరిధిలోకి తేవాలని 2017లోనే నిర్ణయించినా, రాష్ట్రం అమలు చేయడం లేదు. కేంద్రం తన వాటాగా చెల్లించాల్సిన ప్రీమియం సబ్సిడీ మొత్తాన్ని 50 శాతం నుండీ 30 శాతానికి తగ్గించుకోవడం, రైతులు బీమా పథకంలో చేరాలా వద్దా అనేది రైతుల అభీష్టానికే వదిలేయడం తదితర కారణాల వల్ల కూడా ఈ బీమా పథకాల అమలు ఆగమ్య గోచరంగా తయారయ్యింది. రైతులకు జరుగుతున్న నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 ఖరీఫ్ నుంచి అన్ని పంటలకూ గ్రామం యూనిట్ గా స్వంత పంటల బీమా పథకాలను అమలు చేయాలి. ఎప్పటికప్పుడు నష్టపోయిన రైతుల వివరాలను సేకరించి పంట నష్టపరిహారాలను చెల్లించాలి.

**కన్నెగంటి రవి**

## ఖర్గే తీసుకున్న చొరవ అభినందనీయం..



**హైదరాబాద్:** చైనా భూ ఆక్రమణలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ) విమర్శించారు. గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ 'ఇది మన దేశ భవిష్యత్.. అందరూ ఆలోచించాలి.. చైనాకు అడ్డుకట్ట వేయకపోతే దేశానికి ఎంతో నష్టం' అని వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో ఈ అంశాన్ని లేవనెత్తాలని మల్లిఖార్జున ఖర్గే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు. ఖర్గే తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. బీసీ క్రిమిలేయర్ ఎత్తేయ్యాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని, బీసీ జనగణన జరపాలని వీహెచ్ డిమాండ్ చేశారు. %సీఎం కేసీఆర్ ) కుటుంబంపై సోషల్ మీడియాలో వార్తలు పెట్టారని తమ వార్ రూమ్‌ను పోలీసులు సీజ్ చేశారని వీహెచ్ మండిపడ్డారు. మరి కాంగ్రెస్ నాయకులపై కూడా సోషల్ మీడియాలో వార్తలు వస్తే ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. పీసీసీ కమిటీల్లో చాలా మందికి అన్యాయం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయన్నారు. కమిటీలో అన్యాయం జరిగిన వారికి న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర పార్టీలో ప్రక్షాళన జరగాలనే దామోదర రాజనర్సింహ చేసిన డిమాండ్ సమంజసమేనన్నారు. పార్టీలో అందరం కలిసి పనిచేయాలని సూచించారు. ఏదైనా ఉంటే పీసీసీ చీఫ్ మాట్లాడాలని.. లేదంటే హైకమాండ్ మాట్లాడాలన్నారు. ఈ విషయాలను ఖర్గే దృష్టికి తీసుకువెళతానన్నారు. దేశంలో చాలా మంది జాతీయ పార్టీలు పెట్టారని, కానీ ఎంతవరకు సక్సెస్ అవుతుందనేదే ముఖ్యమన్నారు. కేసీఆర్ జాతీయ పార్టీ ఎంతవరకు సక్సెస్ అవుతుంది అనేది చూడాలని హనుమంతరావు అన్నారు.

## మంత్రి నిరంజన్ రెడ్డి సుడిగాలి పర్యటన



మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గురువారం వనపర్తి ( నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. వనపర్తి మండలం, చిట్యాల, చిమనగుంటపల్లిలో చెక్ డ్యామ్‌లు, గోపాలపేట మండలం బుద్దారంలో రిజర్వాయర్ పనులను పరిశీలిస్తున్నారు. అలాగే ఖిల్లా ఘనపూర్ మండలం, కర్నెతండా చెక్ డ్యాం, వీరాంజనేయ లిఫ్ట్, సల్కెలాపురం, అప్పారెడ్డిపల్లి, వెంకటాంపల్లి, చిల్కటోనిపల్లి చెక్ డ్యాంలను మంత్రి పరిశీలిస్తున్నారు.

## ఢిల్లీ నగరం గులాబీమయం



దేశ రాజధాని ఢిల్లీలోని సర్దార్ పటేల్ రోడ్డు వసంత్ విహార్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్లారు. సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జై కేసీఆర్, జై బీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు. బీఆర్ఎస్ కార్యకర్తలతో ఢిల్లీ వీధులు గులాబీ మయమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ నూతన భవన ప్రారంభోత్సవానికి మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు జగన్, రావుల శేషగిరి, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేశ్‌రెడ్డి ఉన్నారు.

**బీఆర్ఎస్ బలోపేతంలో భాగస్వాములు కావాలి**

: బీఆర్ఎస్ బలోపేతంలో నాయకులు, కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి కోరారు. దేశ రాజధాని ఢిల్లీలో బీఆర్ఎస్ జాతీయ కార్యాలయం ప్రారంభం, రాజ శ్యామల యాగం కార్యక్రమాలకు ఎమ్మెల్యే బేతి, నియోజకవర్గం కార్పొరేటర్లు, నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో దేశ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ కీలకపాత్ర వహించనున్నారని, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీకి అండగా ఉండాలని ఆయన సూచించారు. మైనార్టీ నేతలు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్‌రెడ్డి, ఉప్పల్ బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంకే బద్రుద్దీన్, అథర్ ఉల్లా, ఆరీఫ్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో మంత్రి సబిత**

: ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం కేసీఆర్ సతీమణి శోభ, ఎమ్మెల్సీ కవితతో కలిసి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. దేశంలో మార్పు తీసుకురావడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు.

**విప్లవాత్మకమైన అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం**

: భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయాన్ని ఢిల్లీ వేదికగా సీఎం కేసీఆర్ ప్రారంభించిన దృష్ట్యా దేశ రాజకీయాల్లో సరికొత్త మార్పు వస్తుందని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ధీమా వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని వసంత్ విహార్‌లో ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి మేయర్ పాల్గొన్నారు.

**ఢిల్లీకి తరలిన ముషీరాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు** ఢిల్లీలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, టీ.సోమన్, ప్రభాకర్, రాకేశ్, శ్రీధర్, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

దేశ రాజకీయాల్లో సరికొత్త మార్పు

డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 14: దేశ రాజకీయాల్లో త్వరలోనే సరికొత్త మార్పులు చోటుచేసుకుంటాయని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఢిల్లీలో సీఎం కేసీఆర్ ప్రారంభించిన నేపథ్యంలో దీనికి బీజం పడిందని చెప్పారు. ఢిల్లీలో బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు.